# మహనీయుల బాటలో పయనిద్దాం

అంతర్జాతీయ అహింస దినోత్సవాన్ని పురస్కరించుకొని మాదాపూర్‌లోని స్వాతిస్కూల్ ఆవరణలో మహాత్మాగాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి నేపథ్యంలో పారిశుధ్య కార్మికులకు దుస్తులను పంపిణీ చేసిన ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్

**- మాదాపూర్**

గాంధీ జయంతిని పురస్కరించుకొని కొండాపూర్‌లోని సీఆర్ ఫౌండేషన్ కార్యాలయంలో జాతిపిత గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన సీఆర్ ఫౌండేషన్ కమిటీ సభ్యులు

**- మాదాపూర్**



గచ్చిబౌలి డివిజన్‌లోని ఖాజాగూడ బీఆర్ఎస్ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నియోజకవర్గం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొమిరిశెట్టి సాయిబాబా

శేరిలింగంపల్లి : మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళుర్పిస్తున్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ నాగేందర్ యాదవ్

జాతిపిత మహాత్మాగాంధీ జయంతి పురస్కరించుకుని అల్లాపూర్ డివిజన్ పరిధి గాయత్రినగర్ ప్రధాన కూడలి వద్ద గాంధీనగర్ విగ్రహానికి కార్పొరేటర్ సబీహాబేగం, బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి మహాత్ముడి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

**- అల్లాపూర్**



జగద్గిరిగుట్ట రక్తదానం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వివేకానంద్



కేపీహెచ్‌బీ కాలనీ మొదటి రోడ్డులో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ మందడి శ్రీనివాస్‌రావు, మాజీ కార్పొరేటర్ బాబురావు

శంభీపూర్‌లో గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు

దుండిగల్,అక్టోబర్2 : జాతిపిత, మహాత్మా గాంధీజీ జయంతి వేడుకలు కుత్బుల్లాపూర్ నియోజరవర్గం పరిధిలో బుదవారం ఘనంగా జరిగాయి. నాయకులు, సంక్షేమసంఘాల ప్రతినిధులు,అధికారులు గాంధీజీ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, దుండిగల్ మున్సిపాలిటీలోని పలు ప్రాంతాల్లో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

**గాంధీ జయంతి సందర్భంగా జగద్గిరిగుట్టలో రక్తదానం**

జగద్గిరిగుట్ట, అక్టోబర్ 2 : మహనీయుల గుర్తుచేసుకుంటూ సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీమని ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. గాంధీజయంతి సందర్భంగా జగద్గిరిగుట్ట ఆర్యవైశ్య సంఘం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని సంఘం జిల్లా నేత పార్శీ ప్రకాశ్‌గుప్త, కార్పొరేటర్ జగన్‌తో కలసి ప్రారంభించారు. గాంధీ విగ్రహానికి నివాళులర్పించి అహింసా సిద్ధాంతాన్ని పాటిద్దామని కోరారు. సేకరించిన రక్తాని తలసేమియా బాధితులకు అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ప్రవీణ్‌గుప్త, రమేశ్‌గుప్త, నాయకులు జేకే.శేఖర్‌యాదవ్, కృష్ణగౌడ్, కృష్ణమూర్తిగుప్త , తేరాల శ్రీనివాస్ పాల్గొన్నారు. జగద్గిరిగుట్ట లాస్ట్‌బస్‌స్టాప్‌లోని గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు ఐలయ్య, జనార్దన్, సీపీఐ నాయకులు ఉమామహేశ్, రాములు నివాళుర్పించారు

**గాంధీనగర్‌లో..**

రంగారెడ్డినగర్ డివిజన్ గాంధీనగర్ లో గాంధీ జయంతి కార్యక్రమానికి ఎమ్మెల్యే వివేకానంద్ హాజరయ్యారు. జల్దా రాఘవులు, శంకరయ్య, ఎల్లయ్య, లక్ష్మీనాథ్, అబ్దుల్ ఖాదర్, జలీల్‌ఖాన్, తిమ్మయ్య, శ్రీనివాస్, పద్మ, బాలయ్య పాల్గొన్నారు.

శేరిలింగంపల్లి, అక్టోబర్ 2 : మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని శేరిలింగంపల్లి, గచ్చిబౌలి పరిసర ప్రాంతాల్లోని ప్రభుత్వ కార్యాలయాల్లో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గచ్చిబౌలి డివిజన్‌లోని ఖాజాగూడ బీఆర్ఎస్ కార్యాలయంలో శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు, గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా గాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చెన్నంరాజు, దారుగ్‌పల్లి నరేశ్, సుదర్శన్, మహిళ నాయకురాలు అంజమ్మ పాల్గొన్నారు.

**శేరిలింగంపల్లిలో...**

శేరిలింగంపల్లి డివిజన్ రాజీవ్ గృహకల్ప అంబేద్కర్ చౌరస్తాలో గాంధీ చిత్రపటానికి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ నివాళులర్పించారు. పలువురు స్థానిక నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

మియాపూర్ మక్తాలో .. పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ శ్రీకాంత్

కుత్బుల్లాపూర్ : కొంపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో సిబ్బందిని సన్మానిస్తున్న చైర్మన్ సన్న శ్రీశైలంయాదవ్, కమిషనర్ శ్రీహరి

కేపీహెచ్‌బీ కాలనీ మొదటి రోడ్డులో మహాత్మాగాంధీ విగ్రహానికి పూలతో నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నేతలు బండి రమేశ్, శేరి సతీశ్‌రెడ్డి, పుష్పారెడ్డి

గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి

మహాత్మా గాంధీ, మాజీ ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రీల జయంతిని పురస్కరించుకుని కొండాపూర్‌లోని 8వ పోలీస్ బెటాలియన్‌లో కమాండెంట్ సీ సన్నీ ఆధ్వర్యంలో గాంధీ, శాస్త్రీల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కమాండెంట్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**- కొండాపూర్**

జేఎన్‌టీయూహెచ్ ప్రొటక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలో లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా వర్సిటీలో శాస్త్రి చిత్రపటానికి నివాళులర్పించారు. విద్యార్థి సంఘం నాయకులు శివకృష్ణ, సిద్ధార్థ, అనీశ్, ప్రపుల్, కాశీనాథ్, సాయికుమార్, రోహిత్, విశ్వతేజ, సిరి, మృదుల, ప్రతిభ పాల్గొన్నారు.

**- కేపీహెచ్‌బీ కాలనీ**

## ఫుట్‌బాల్ స్కేటింగ్ నూతన కార్యవర్గం

హైదరాబాద్, ఆట ప్రతినిధి: రాష్ట్ర ఫుట్‌బాల్ స్కేటింగ్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. బుధవారం మామిడిపల్లి(రంగారెడ్డి)లో నిర్వహించిన వార్షిక సర్వసభ్య సమావేశం(ఏజీఎమ్)లో సభ్యులను ఎన్నుకున్నారు. సమావేశంలో అసోసియేషన్ సభ్యులు భవిష్యత్ ప్రణాళికలపై చర్చించారు. కొత్త కార్యవర్గంలో ఖాజా పాషా(అధ్యక్షుడు), నసీరుద్దీన్(ఉపాధ్యక్షుడు), రాజిరెడ్డి(కార్యదర్శి), ఎహసాన్ అహ్మద్(సంయుక్త కార్యదర్శి), షాజన్ బేగమ్(కోశాధికారి) ఎన్నికయ్యారు.

## టీటీ చాంప్ రిషబ్ సింగ్

తెలంగాణ స్టేట్ ర్యాంకింగ్ టేబుల్ టెన్నిస్ చాంపియన్‌షిప్‌లో రిషబ్‌సింగ్, అనియా ఆనంద్ విజేతలుగా నిలిచారు. బాలుర అండర్-17 విభాగంలో తరుణ్ కేదార్‌నాథ్, అక్షయ్ వరుసగా రెండు, మూడు స్థానాలు దక్కించుకున్నారు. బాలికల కేటగిరీలో శ్రీవిద్య, శ్రీ సాన్వి రన్నరప్‌గా నిలిచారు. బుధవారం సికింద్రాబాద్ గుజరాతీ సేవామండల్ వేదికగా జరిగిన బహుమతి ప్రదాన కార్యక్రమంలో డీసీపీ మధుకర్, టీఎస్‌టీటీఏ ప్రధాన కార్యదర్శి నాగేందర్‌రెడ్డి, కోశాధికారి రాజ్‌కుమార్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## డెక్కన్ డెర్బీ విజేత అర్కాడియన్

మలక్‌పేటలోని హైదరాబాద్ రేస్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన డెక్కన్ డెర్బీ చాంపియన్‌షిప్‌లో అర్కాడియన్ టీమ్ విజేతగా నిలిచింది. బుధవారం ఆఖరి వరకు రైడింగ్ అర్కాడియన్ టీం తరపున జాకీ సక్లయిన్ మెరుగైన ప్రదర్శన కనబరిచాడు. గుర్రాన్ని అద్భుతంగా దౌడ్ తీపిస్తూ అగ్రస్థానంలో నిలిపాడు. టోర్నీ విజేతగా నిలిచిన అర్కాడియన్ టీమ్ ఓనర్ సైరస్ పాలియా, ఫ్రెనీ పాలియాకు నిర్వహకులు రూ.94లక్షల ప్రైజ్ మనీ అందజేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ రేస్ క్లబ్ చైర్మన్ సురేందర్‌రెడ్డి, రేస్‌టు విన్ వ్యవస్థాపకుడు వై గోపీరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అంతకుముందు ప్రముఖ డిజైనర్ శివన్, నరేశ్ వైవిధ్యంగా రూపొందించిన డ్రెస్సులతో మోడళ్లు క్యాట్‌వాక్‌తో అలరించారు.

## ఘనంగా ఓనం వేడుకలు

మలయాళీల పండుగ ' ఓనం ' వేడుకలను ఘనంగా జరుపుకోవడం సంతోషదాయకమని ఓల్డ్‌బోయిన్‌పల్లి కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ అన్నారు. బుధవారం బోయిన్‌పల్లి ప్రధానరహదారి ఎంఎం గార్డెన్‌లో మలయాళీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు ఆయన హాజరుకాగా.. మలయాళీలు శాలువాతో సన్మానించారు. బాబు ఉన్నున్నీ, కాలీదాసన్, జాన్, కర్రె జంగయ్య, మన్నె ఉదయ్‌యాదవ్ పాల్గొన్నారు.

**- బాలానగర్**

## బెటాలియన్‌లో ముగిసిన స్పోర్ట్స్‌అండ్ మీట్

కొండాపూర్‌లోని 8వ పోలీస్ బెటాలియన్ శిక్షణ కేంద్రంలో మూడురోజులుగా కొనసాగుతున్న స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ బుధవారం ముగిసింది. బెటాలియన్ కమాండెంట్ సీ సన్నీ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించారు. గెలుపొందిన జట్లకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో అదనపు కమాండెంట్ కే వీరయ్య, అసిస్టెంట్ కమాండెంట్లు బీవీ రెడ్డి, బీ సిత్రం, ఎం పార్థసారథిరెడ్డి, ఎం. నాగభూషణం, బీ రాంబాబు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**- కొండాపూర్**

## నేటి నుంచి నాదబ్రహ్మోత్సవ్

మాదాపూర్, అక్టోబర్ 2: అన్నమాచార్య బావనావాహిని అన్నమయ్యపురంలో పద్మశ్రీ, డాక్టర్ శోభరాజు ఆధ్వర్యంలో 3వ తేదీ నుంచి 12 వరకు సాయంత్రం 5:30 నుంచి 8:30 గంటల వరకు తొమ్మిది రోజుల పాటు నాదబ్రహ్మోత్సవ్ - 2024 ను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## శిల్పారామంలో డివిజనల్ లెవెల్ ఫోక్‌ఫెస్టివల్

కొండాపూర్ : మాదాపూర్‌లోని శిల్పారామంలో నాగ్‌పూర్ సౌత్ సెంట్రల్ జోన్ కల్చరల్ సెంటర్, శిల్పారామం ఆధ్వర్యంలో నిర్వహించిన ' డివిజనల్ లెవెల్ ఫోక్ ఫెస్టివల్ 'ను శిల్పారామం ప్రత్యేకాధికారి కిషన్‌రావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. మూడు రోజుల పాటు కొనసాగనున్న ఉత్సవాల్లో జానపద నృత్యాలు ఒగ్గుడోలు, డప్పు, పేరిణి, మాధురి నృత్యాలను ప్రదర్శించి ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో ఆర్కియోలాజీ సర్వే ఆఫ్ ఇండియా సూపరిండెంటింగ్ ఆర్కియోలాజిస్ట్ సుమితా ఎస్ కుమార్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ దీపక్ పాటిల్, అకౌంట్స్ ఆఫీసర్ ప్రజాపతి పాల్గొన్నారు.

**బతుకమ్మ, దసరా ఉత్సవాలు..**

బతుకమ్మ, దసరాను పురస్కరించుకుని అక్టోబర్ 3 నుంచి 13 వరకు 'శారీస్ ఆఫ్ ఇండియా, బతుకమ్మ, దసరా' ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు శిల్పారామం ప్రత్యేక అధికారి తెలిపారు. వివిధ రాష్ట్రాల చేనేత కళాకారులు తమ ఉత్పత్తులను ప్రదర్శించనున్నట్లు తెలిపారు. ప్రతి రోజూ సాయంత్రం బతుకమ్మ ఆట, పాటలు, ప్రదర్శనలు సందర్శకులకు కనువిందు చేయనున్నట్లు తెలిపారు.

## నేటి నుంచి దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు

దుండిగల్ / బాలానగర్, అక్టోబర్ 2 : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, బాచుపల్లి రాజీవ్‌గాంధీ నగర్‌లోని శ్రీ విజయదుర్గ భవాని ఆలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహించేందుకు ఆలయ కమిటీ సభ్యులు నిర్ణయించారు. శాశ్వత ఫౌండర్ అధ్యక్షురాలు చెన్నమనేని భారతి, బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య అడ్వైజర్ దూస్తి రమేశ్, వైస్ ప్రెసిడెంట్ ఆత్రేయపురపు రామచంద్రరావు, మహిళా జనరల్ సెక్రటరీ కస్తూరి, ఐఎస్ రమేశ్ కుమార్, కో ఆర్డినేటర్ రాయప్రోలు రాఘవ శర్మ తెలిపారు. ఫతేనగర్ జవహర్‌నగర్‌కాలనీలోని కనకదుర్గదేవి, కాళికాదేవి, శీతలాదేవి ఆలయంలో అక్టోబర్ 3 నుంచి దేవి శరన్నవరాత్సోవాలు నిర్వహించనున్నట్లు పూజారి కాశీనాథ్ శర్మ, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు తెలిపారు.

### గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం

మూసాపేట, అక్టోబర్ 2 : గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యమైన ఘటన కూకట్‌పల్లి పీఎస్ పరిధిలో చోటుచేసుకున్నది. ఏసీపీ శ్రీనివాస్‌రావు, సీఐ ముత్తు తెలిపిన వివరాల ప్రకారం.. లోధ అపార్ట్‌మెంట్స్ వెనుకవైపు ఉదాసినమఠం రోడ్డు నం.1 నిర్మానుష్య ప్రదేశంలో గుర్తు తెలియని మృతదేహం పడిఉన్నట్లు స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. 30 ఏండ్ల వరకు ఉన్న మహిళ బ్లాక్‌ప్యాంట్, బ్రౌన్ లోదుస్తులు ధరించి ఉన్నట్లు గుర్తించారు. ఛాతిపై లక్కీ అనే టాటూ ఉన్నది. మేడపై గుర్తులు, ఒంటిపై దుస్తులు సరిగా లేకపోవడంతో లైంగికదాడి జరిగి ఉండవచ్చని అనుమానిస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీ దవాఖానకు తరలించారు. క్లూస్, డాగ్ స్క్వాడ్‌తో దర్యాప్తు చేపట్టామని పూర్తి వివరాలు వెల్లడిస్తామన్నారు.

### గుర్తు తెలియని వ్యక్తి ..

అల్లాపూర్ : గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటన అల్లాపూర్ పీఎస్ పరిధిలో చేటుచేసున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్ర కారం..బోరబండ రైల్వేస్టేషన్ సమీపంలో, కేజీఎన్ దర్గా వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం ఉందన్న సమాచారం మేరకు పెట్రోలింగ్ సిబ్బం ది ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. మృతు డు 50 నుంచి 55 ఏండ్ల లోపు ఉండవచ్చని, తెలుపు షర్ట్, బ్లూ జీన్స్, ఒంటిపై నాగుపాము పచ్చబొట్టు ఉందని తెలిపారు. గుర్తించిన వారు అల్లాపూర్ పోలీసులకు తెలుపాలని ఇన్‌స్పెక్టర్ వెంకట్‌రెడ్డి కోరారు. మృతదేహాన్ని గాంధీ మార్చురీలో భద్రపరిచామని తెలిపారు.

# వైభవంగా ఎంగిలిపూల వేడుకలు

దుండిగల్ : నిజాంపేట్ కార్పొరేషన్, మధుర నగర్‌లో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వివేకానంద్

బాలానగర్ : ఫతేనగర్‌లో బతుకమ్మతో ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ సతీశ్‌గౌడ్

నిజాంపేట్ కార్పొరేషన్ జర్నలిస్ట్స్ కాలనీలో..

మూసాపేట పంచశీల పాఠశాలలో .. ఉపాధ్యాయులు, విద్యార్థులు

జగద్గిరిగుట్ట : సాయివిద్యానికేతన్‌లో బతుకమ్మ సంబురాలు

కూకట్‌పల్లిలో..

# పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

స్వచ్ఛ సే సేకో కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

దుండిగల్ : స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాల్లో భాగంగా బుధవారం మర్రి లక్ష్మణ్‌రెడ్డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎంఎల్ఆర్ఐటీ) కళాశాల జాతీయ సేవా పథకం విభాగం తరపున నిర్వహించిన సేవ సే సీకో కార్యక్రమంలో మల్కాజిగిరి ఎమ్మెల్యే, ఎంఎల్ఆర్ఐటీ కళాశాల కార్యదర్శి మర్రి రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు. ఎన్ఎస్ఎస్ వలంటీర్లు అరుంధతి ఆసుపత్రిలో రోగులకు సేవలందించారు. సేవా కార్యక్రమాలతో వ్యక్తిత్వ వికాసం పెంపొందుతుందన్నారు.

**ఎంఎల్ఆర్ఐటీ కళాశాలలో..**

మర్రి లక్ష్మణ్‌రెడ్డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎంఎల్ఆర్ఐటీ) కళాశాల జాతీయ సేవా పథకం విభాగం ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ ఫౌండేషన్ డే నిర్వహించారు. ముఖ్యఅతిథిగా చైర్మన్ మర్రి లక్ష్మణ్‌రెడ్డి విచ్చేశారు. వ్యాసరచన, ఉపన్యాసం, పెయింటింగ్, చర్చ, నృత్యం, ఫొటోగ్రఫీ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు లక్ష్మణ్‌రెడ్డి బహుమతులు అందజేశారు. ఉత్తమ వలంటీర్ అవార్డులు పొందిన గుగ్లావత్ యశస్విని, ధీరజ్ కుమార్‌ను అభినందించారు. కళాశాల సెక్రటరీ, ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, ప్రోగ్రాం ఆఫీసర్ నాయిని ఉదయ్ రంజన్‌గౌడ్ మాట్లాడారు. కార్యక్రమంలో డీన్ డాక్టర్ రాధికదేవి, అన్వాస ఆర్గనైజేషన్ ప్రతినిధి శ్రీరామ్, ఏఐఎంఎల్ విభాగాధిపతి డాక్టర్ కె.సాయి ప్రసాద్ పాల్గొన్నారు.

కేపీహెచ్‌బీ కాలనీ : గాంధీజీ స్ఫూర్తితో పరిసరాల పరిశుభ్రత పాటించాలని కూకట్‌పల్లి జోనల్ ఏఎంసీ శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. జోన్ ఆఫీస్‌లో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు హన్మంతరావు, శ్రీనివాస్‌రావు, ఎస్ఎస్ ఏలు వీరస్వామి, మల్లేశ్, లక్ష్మీపవన్, శ్యామ్‌కుమార్‌ను జోనల్ ఏఎంసీ శ్రీకాంత్‌రెడ్డి, డీసీలు రమేశ్, కృష్ణయ్య సన్మానించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఆరోగ్య కేంద్రం, బస్‌స్టాండ్, ప్రాథమిక పాఠశాల, రంగధాముని చెరువు పరిసర ప్రాంతాల్లో పరిసరాలను విద్యార్థులు పరిశుభ్రంగా మార్చారు. ప్రిన్సిపాల్ అలివేలు మంగతాయారు. నాగుల వేణు, ప్రవీణ్‌కుమార్ రెడ్డి, ఏవీ శర్మ, లక్ష్మీనారాయణ, జలీల్, శ్రావణి, ఉదయ్, వలంటర్లు పాల్గొనారు.

**స్వచ్ఛ కాలనీలుగా తీర్చిదిద్దుకుందాం**

మియాపూర్ : స్వచ్ఛ కాలనీలుగా తీర్చిదిద్దుకుందామని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పిలుపునిచ్చారు. జలమండలి ఆధ్వర్యంలో డిసెంబరు 31 వరకు 90 రోజుల పాటు చేపట్టనున్న శుభ్రత కార్యక్రమాన్ని మియాపూర్ డివిజన్‌లో జీఎం బ్రిజేశ్, కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్, రాగం నాగేందర్ యాదవ్, వివేకానందనగర్ డివిజన్‌లో జీఎం ప్రభాకర్‌రావు, కార్పొరేటర్లు నార్నె శ్రీనివాస్‌రావు, దొడ్ల వెంకటేశ్ గౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే గాంధీ జెండా ఊపి ప్రారంభించారు.

కొండాపూర్ : పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని చందానగర్ సర్కిల్ - 21 డీసీ మోహన్‌రెడ్డి అన్నారు. పీజేఆర్ స్టేడియంలో వాకర్స్, కోచింగ్ సిబ్బంది, క్రీడాకారులకు అవగాహన కల్పించారు. నాలాల్లో పేరుకుపోయిన వ్యర్థాల తొలగింపునకు చర్యలు తీసుకుంటున్నట్లు కొండాపూర్ కార్పొరేటర్ హమీద్ పటేల్ తెలిపారు. ప్రేమ్‌నగర్ బీ బ్లాక్‌లో పనులను పరిశీలించారు. ఇంజినీరింగ్ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

The General Public is hereby informed that my client M/s. SIRI TECHNOCRAT'S, Represented by its Proprietor Mrs. Jaya Kommaraju has purchased Plot No. 56, at Sy. No. 342, Road No. 5, TGIIC-IALA-ALEAP Industrial Estate, Gajularamaram, Hyderabad, purchased from THE ASSOCIATION OF LADY ENTERPRENUERS OF ANDHRA PRADESH (ALEAP), Represented by its President Mrs. K. Ramadevi vide Registered Sale Deed Document No. 8108/2004, registered before SRO, Medchal on 20-05-2004.

My client has lost the Original Sale Deed Document No. 8108/2004, while my client travelling from TGIIC-IALA OFFICE, JEEDIMETLA to M/s. Siri Techonocrat's office at Plot No. 56 at Sy. No. 342, Road No. 5, TGIIC-IALA-ALEAP Industrial Estate, Gajularamaram, Hyderabad on 24-09-2024, which is in the limits of SRO, Quthbullapur and PS - Jeedimetla.

If anyone finds the Original Documents of the schedule property please contact us.

**SCHEDULE OF PROPERTY**

Plot No. 56, admeasuring to an extent of 812.59 Sq.Mts., or 972 Sq.Yds along with constructed RCC Building at Sy. No. 342, Road No. 5, TGIIC-IALA-ALEAP Industrial Estate, Gajularamaram, Hyderabad, and bounded by: EAST: Neighbor's Land, WEST: Plot Nos. 54 & 55,NORTH:Plot No. 52,SOUTH:18 M Road No. 5.

Sd/-
**P.MOHANA KRISHNA,** M.A. LL.M,
ADVOCATE
# LIG - 208, ROAD No. 2, KPHB COLONY,
HYD -500 072. Ph: 9985586958 / 8096669657.

**IN THE COURT OF HON'BLE IX ADDITIONAL DISTRICT JUDGE : RANGA REDDY DISTRICT AT LB NAGAR**
**O.S. No. 763 OF 2023**

**Between:**
Om Prakash Kolariya and others ...Plaintiffs
**AND**
Ultra Tech Estate Pvt. Ltd. and others ...Defendants

**NOTICE**

To
Ultra Tech Estates Pvt. Ltd., Represented by its Director Sri Mangati Satyanarayana, S/o. Late Veera Badraiah, Aged about 56 Years, Occ: Business, R/o. Flat No. 301, Raja Rajeswari Residency No. 68/3RT, SR Nagar, Hyderabad-500 038. Now Presently Residing at 306, 3rd Floor, Ayyappa Society, Madhapur, Hyderabad-500 081, Telangana State **(Defendant No. 1).**

Whereas the above named Plaintiffs have filed the above suit against you and others for Specific Performance in respect of suit schedule property Sy.No. 264, admeasuring Ac. 9.08 gts., situated at Kammeta Village, Grampanchayath, Chevella Mandal, Ranga Reddy District.

Take notice that the above suit OS.No. 763 of 2023 is posted on **14-10-2024 at 10.30 A.M.** for your appearance and Written Statement if any. You are here by directed to appear in person or through Pleader on the above said date. Failing which the matter will be decided basing on the Records available.

**// BY ORDER OF THE COURT //**
**Sd/- P. SAMPURNA ANAND,**
**RAJESH KSHIR SAGAR,** Advocates
Flat No. 209, Sylvan Shelter Apartments,
Mythri Nagar, Gaddiannaram, Dilsukhnagar.

**IN THE COURT OF HON'BLE IX ADDITIONAL DISTRICT JUDGE : RANGA REDDY DISTRICT AT LB NAGAR**
**IA. No. 773 of 2023**
**in**
**O.S. No. 763 OF 2023**

**Between:**
Om Prakash Kolariya and others
...Petitioners/Plaintiffs
**AND**
Ultra Tech Estate Pvt. Ltd. and others
...Respondents/Defendants

**NOTICE**

To
Ultra Tech Estates Pvt. Ltd., Represented by its Director Sri Mangati Satyanarayana, S/o. Late Veera Badraiah, Aged about 56 Years, Occ: Business, R/o. Flat No. 301, Raja Rajeswari Residency No. 68/3RT, SR Nagar, Hyderabad-500 038. Now Presently Residing at 306, 3rd Floor, Ayyappa Society, Madhapur, Hyderabad-500 081, Telangana State **(Respondant No. 1).**

Whereas the above named Petitioners/Plaintiffs have filed the above IA for grant of Temporary Injunction against you and others for in the above suit filed for Specific Performance in respect of suit schedule property Sy.No. 264, admeasuring Ac. 9.08 gts., situated at Kammeta Village, Grampanchayath, Chevella Mandal, Ranga Reddy District.

Take notice that the above IA.No. 773 of 2023 in OS.No. 763 of 2023 is posted on **14-10-2024 at 10.30 A.M.** for your appearance and Counter if any. You are here by directed to appear in person or through Pleader on the above said date. Failing which the matter will be decided basing on the Records available.

**// BY ORDER OF THE COURT //**
**Sd/- P. SAMPURNA ANAND,**
**RAJESH KSHIR SAGAR,** Advocates
Flat No. 209, Sylvan Shelter Apartments,
Mythri Nagar, Gaddiannaram, Dilsukhnagar.